మైనార్టీ ఉద్యోగుల అసోసియేషన్ కమిటీ ఎన్నిక

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 8: తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా కమిటీ సమావేశం మండలంలోని రైతు వేదికలో ఆదివారం జరిగింది. నూతన కమిటీని ఎన్నుకుంది. అధ్యక్షుడిగా హబీబ్ అల్లాబేగ్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ముంతాజ్ ఆలీ, కోశాదికారిగా షేక్ యాకూబ్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎండీ గౌస్ పాషా, వైస్ ప్రెసిడెంట్లుగా ఎండీ యాకూబ్ పాషా, జానిమియా, ఉమెన్ వైస్ ప్రెసిడెంట్‌గా రషియా సుల్తానా, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా షేక్ రెహానా, ముస్తఫా, సుధాకర్, ఖాన్, ఎండీ యాకూబ్ పాషా, సైదులు, సాధిక్ పాషా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా షేక్ రాజా సాహెబ్ వ్యవహరించారు.

ఈదుకుంటూ వెళ్లి పతకాలు పట్టుకొచ్చారు..!

పతకాలు సాధించిన క్రీడాకారులు

కొత్తగూడెం అర్బన్, డిసెంబర్ 8: మన జిల్లాలోని ఈతగాళ్లు ఈదుకుంటూ వెళ్లి పతకాలు పట్టుకొచ్చారు. తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శని, ఆదివారాల్లో భూపాలపల్లి జిల్లాలో రాష్ట్రస్థాయి ఈత పోటీలు జరిగాయి. కొత్తగూడెం నవభారత్ పాఠశాలకు చెందిన కొట్టె సాయిశ్రీ వాత్సవ్– బ్యాక్ స్ట్రోక్ 200, బ్రెస్ట్ స్ట్రోక్ 200 మీటర్ల విభాగంలో రెండు కాంస్య పతకాలను; బండారి నాగ చైతన్య– బటర్ ఫ్లై 200 మీటర్ల విభాగంలో ఒక కాంస్య పతకం సాధించారు. సెయింట్ జోసెఫ్ పాఠశాలకు చెందిన ఛత్రపతి నాథ్– బటర్ ఫ్లై 200 మీటర్ల విభాగంలో రజత పతకం సాధించాడు. వీరిని నవభారత్ ప్రిన్సిపాల్ ఎంవీఎస్ రెడ్డి, సెయింట్ జోసెఫ్ ప్రిన్సిపాల్ రాజశేఖర్‌రెడ్డి, సీఈఆర్ క్లబ్ స్విమ్మింగ్ పూల్ కోచ్‌లు హనుమంత రాజు, సామ్యూల్, సంధ్య, రాంబాబు, సామంత్ అభినందించారు.

శ్రీనగర్‌కాలనీలో వైద్య శిబిరం

చిన్నారికి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

పర్ణశాల, డిసెంబర్ 8: దుమ్ముగూడెం మండలంలోని శ్రీనగర్‌కాలనీలో ఆదివారం చిన్నారుల ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ చైతన్య, డాక్టర్ ఎస్ఎన్ రాజు, డాక్టర్ రాజశేఖర్ ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణానికి చెందిన స్వాతి పిల్లల ఆస్పత్రి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాజశేఖర్, అమెరికాకు చెందిన నియోనోటాలజిస్టు డాక్టర్ ఎస్ఎన్ రాజులు నవజాత శిశువుల నుంచి 14 సంవత్సరాల వయస్సులోపు ఉన్న150 మంది పిల్లలను వైద్య పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందజేశారు. వైద్యులను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో జీలకర నాగరాజు, కొప్పుల మురళి, జీలకర చంటి, కంచర్ల నాగరాజు, జుజ్జూరి జయసింహా, కమల రాజశేఖర్, అన్నపూర్ణ పాల్గొన్నారు.

దమ్మపేట మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న వాసం రాణి

దమ్మపేట, డిసెంబర్ 8: దమ్మపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా వాసం రాణి, వైస్ చైర్మన్‌గా కణితి సత్యనారాయణ, నూతన డైరెక్టర్లతో మార్కెట్‌యార్డులో మార్కెట్ కమిటీ అధికారి నరేందర్ ఆదివారం ప్రమాణస్వీకారం చేయించారు. పాలకవర్గానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి రాములునాయక్, మార్కెట్ కమిటీ సిబ్బంది, ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

సులానగర్‌లో అండర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేస్తున్న కోరం

టేకులపల్లి, డిసెంబర్ 8: మండలంలోని పలు గ్రామాల్లో రూ.1.50 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదివారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో అంతర్గత రోడ్లు, బ్రిడ్జిలు, డ్రైనేజీ తదితర నిర్మాణాలే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ మౌనిక, నాయకులు కోరం సురేందర్, లక్కినేని శ్యామ్, బండ్ల రజని, ఈది గణేశ్, భూక్యా దేవ, ఉండేటి ప్రసాద్, రాసమళ్ల నర్సయ్య, సొసైటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మణుగూరులో వాహనాల తనిఖీ

వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

మణుగూరు టౌన్, డిసెంబర్ 8: మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో మణుగూరులో సీఐ సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. పగిడేరు క్రాస్‌రోడ్ వద్ద టీజీఎస్పీ సిబ్బందితో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తనిఖీ చేశారు. అదే విధంగా విప్పలగుంపు వలస గొత్తికోయ గ్రామాన్ని సందర్శించి అక్కడికి కొత్తవారు ఎవరైనా వచ్చారా అని ఆరా తీసి గ్రామస్తులతో మాట్లాడారు. చత్తీస్‌గఢ్, ఒరిస్సా, పరిసర ప్రాంతాల నుంచి కూలీ పనుల కోసం లేదా ఇతరత్రా పనుల కోసం వచ్చి ఉంటే తమకు వివరాలు తెలపాలని సూచించారు. వారోత్సవాల సందర్భంగా ఎలాంటి విధ్వంసకర ఘటనలు జరుగకుండా ఉండేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

టేకులపల్లిలో ప్రజా రగ్‌జోళ్ యాత్ర ప్రారంభం

టేకులపల్లి, డిసెంబర్ 8: సేవాలాల్ సేన ఆధ్వర్యంలో బంజార హక్కుల సాధన కోసం ప్రజా రగ్‌జోళ్ యాత్ర నిర్వహిస్తున్నట్లు సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. ఆదివారం టేకులపల్లిలో సేవాలాల్ గుడి ఆవరణంలో జిల్లా అధ్యక్షుడు ధారావత్ సురేశ్‌నాయక్ అధ్యక్షతన పాదయాత్రను ప్రారంభించి మాట్లాడారు. ఎన్నికలలో గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సేవాలాల్ దీక్ష గురువు ప్రేమ్‌సింగ్ మహారాజ్, రమేశ్ మహారాజ్, భూక్యా చిన్నబాబు, రాంబాబు, రఘురాం, రేఖనాయక్, రవినాయక్, వెంకటేశ్ పాల్గొన్నారు.

నేడు 'ప్రజావాణి'

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 8: ఈ నెల 9న కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

'హంతకులు'గా మారుతున్న మావోయిస్టులు..!

- బీజాపూర్ జిల్లాలో మరో మహిళ హత్య
- పోలీసులకు ఇన్ఫార్మర్‌గా వ్యవహరిస్తున్నదంటూ ఆరోపణ
- అదే జిల్లాలో పోలీస్ క్యాంప్‌పై దాడి
- ముగ్గురు జవాన్లకు గాయాలు
- సరిహద్దు గ్రామాల్లో జనం బెంబేలు

మావోయిస్టులు చంపిన సుక్ర

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 8: ఛత్తీస్‌గఢ్ ఏజెన్సీలో మావోయిస్టులు వరుస విధ్వంసాలకు, హత్యాకాండకు దిగుతున్నారు. ఇన్ఫార్మర్ నెపంతో కొందరిని వరుసగా చంపుతున్నారు. గడిచిన నెల రోజుల్లోనే నలుగురు పురుషులను, ఇద్దరు మహిళలను దారుణంగా హత్య చేశారు.

చెల్పాక ఎన్‌కౌంటర్ తరువాత..

ఇటీవల ములుగు జిల్లాలోని చెల్పాక అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల తర్వాత మావోయిస్టులు ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నారు. తమ సమాచారాన్ని పోలీసులకు చేరవేస్తున్నారన్న (ఇన్ఫార్మర్లు) ఆరోపణలతో ప్రాణాలు బలిగొంటున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా మద్దేడ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లోదేడ్ గ్రామానికి చెందిన యాలం సుక్ర – రామయ్య దంపతులను మావోయిస్టులు మూడు రోజుల కిందట అపహరించారు. సుక్రను ఉరి వేసి చంపారు. ఆమె మృతదేహం వద్ద మావోయిస్టులు లేఖ వదిలారు. 'సుక్ర, 2017 నుంచి ఛత్తీస్‌గఢ్ – తెలంగాణ పోలీసులకు ఇన్ఫార్మర్‌గా వ్యవహరిస్తోంది. ఈ నెల 6న ఆమెకు ప్రజాకోర్టు మరణ శిక్ష విధించింది' అంటూ ఆ లేఖలో పేర్కొన్నారు. ఇక, సుక్ర భర్త రామయ్య ఆచూకీ తెలియలేదు. మావోయిస్టుల వైపు నుంచి కూడా స్పష్టత రాలేదు. వారం రోజుల వ్యవధిలో ఒక్క బీజాపూర్ జిల్లాలో ఇద్దరు పురుషులను, సుక్రతో కలిపి మరో మహిళను (మొత్తం ఇద్దరు మహిళలు) పోలీస్ ఇన్ఫార్మర్ల నెపంతో మావోయిస్టులు హత్య చేశారు. సుక్ర హత్యను బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ ధ్రువీకరించారు.

పోలీస్ క్యాంపుపై మెరుపు దాడి

బీజాపూర్ జిల్లా పామేడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని జీడిపల్లి 2వ క్యాంపుపై మావోయిస్టులు ఆదివారం మెరుపు దాడి చేశారు. ఏరియా డామినేషన్‌కు జవాన్లు సిద్ధమవుతున్న సమయంలో క్యాంపుపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. ముగ్గురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. జవాన్లు వెంటనే ఎదురుకాల్పులకు దిగారు. జవాన్లు కాల్పుల వేగాన్ని పెంచుతూ ముందుకు దూసుకురావడంతో మావోయిస్టులు పారిపోయారు. ఇరువైపులా సుమారు గంటన్నరపాటు కాల్పులు జరిగినట్లు సమాచారం. ఈ కాల్పుల్లో గాయపడిన ముగ్గురు జవాన్లను ఎయిర్ లిఫ్ట్ ద్వారా మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. మావోయిస్టులు వరుసగా సాగిస్తున్న హత్యాకాండ, బలగాలు – మావోయిస్టుల మధ్య దాడులు, కాల్పులతో తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దు గ్రామాల ప్రజలు ప్రాణాలు బిక్కుబిక్కుమంటున్నారు.

బాధ్యతలను గౌరవ ప్రదంగా నిర్వర్తించాలి

ఉపాధ్యాయులకు సేవ గ్రంథాలను అందజేస్తున్న సంఘం బాధ్యులు

అశ్వారావుపేట, డిసెంబర్ 8: ఉపాధ్యాయులకు ప్రభుత్వం నిర్దేశించిన బాధ్యతలను గౌరవ ప్రదంగా నిర్వర్తించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డీ వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక జిల్లా ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన పీఆర్‌టీయూ ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు భవిష్యత్ మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పీఆర్‌టీయూతోనే పరిష్కారం సాధ్యమని తెలిపారు. అనంతరం నూతన ఉపాధ్యాయులకు సేవ గ్రంథాలను అందజేశారు. సమావేశంలో సంఘం బాధ్యులు బీ రవి, ఆర్ రాంప్రసాద్, బీ సత్యనారాయణ, జుజ్జూరు వెంకటేశ్వరరావు, సీహెచ్ అప్పారావు, కేఆర్‌సీ ప్రసాద్, ఎం పరబ్రహ్మాచారీ, బీ శ్రీనివాసరావు, పీ ప్రసాద్, మోతీలాల్, సీఆర్‌పీ ప్రభాకరాచార్యులు, మలోత్ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'నివాస స్థలాల సమస్య పరిష్కరిస్తా'

ఎమ్మెల్యేకు సమస్యలు వివరిస్తున్న గిరిజనులు

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 8: నివాస స్థలాల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని, అధైర్యపడొద్దని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గిరిజనులకు హామీ ఇచ్చారు. ఆదివారం మండలంలోని వినాయకపురం శివారులోని ఎర్రగుంటపల్లి గిరిజనులు దమ్మపేట మండలంలోని గుండుగులపల్లిలో ఎమ్మెల్యే నివాసానికెళ్లి తమ సమస్యలను వివరించారు. 20ఏళ్లగా నివాసం ఉంటున్న భూములపై తమ హక్కులు కల్పించాలని, ఫారెస్టు అధికారుల వేధింపులు ఆపాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఆ గ్రామ గిరిజనులందరికీ నివాస స్థలాలు కల్పిస్తామని, అర్హులకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాస్‌లైన్ ప్రజా పంథా డివిజన్ నాయకుడు గోకినపల్లి ప్రభాకర్, మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు, సలీం, మహేశ్, వెంకన్నబాబు, రామకృష్ణ, వీరబాబు, గిరిజనులు, మహిళలు ఉన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త మృతి

అంజయ్య మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మణుగూరు టౌన్, డిసెంబర్ 8: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శేషగిరినగర్‌కు చెందిన ఈదునూరి అంజయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మణుగూరు బీఆర్ఎస్ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు, పట్టణ కన్వీనర్ కుంటా లక్ష్మణ్, నాయకులు ముద్దంగుల కృష్ణ, వేముల లక్ష్మయ్య, ఆవుల నర్సింహారావు, రవిప్రసాద్, శేషగిరి నగర్, దాసరి వెంకన్న, బోయిన బీమయ్య, కేలోత్ రమేశ్ అంజయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

యూటీఎఫ్ జిల్లా మహాసభలు

మాట్లాడుతున్న నాయకులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 8: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) జిల్లా ఐదవ మహాసభలు ఆదివారం స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో ప్రారంభమయ్యాయి. పతాకాన్ని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆవిష్కరించారు. ముందుగా పట్టణంలో ఉపాధ్యాయులు బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి, కార్యదర్శి బి.రాజు తదితరులు మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు కిషోర్ సింగ్ అధ్యక్షత వహించిన ఈ మహాసభల్లో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

'నవోదయ'ను బీసీ కొత్తూరులో ఏర్పాటు చేయాలి

అశ్వాపురం, డిసెంబర్ 8: మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కృషి ఫలితంగా మంజూరైన నవోదయ పాఠశాలను బీజీ కొత్తూరు వద్దనే ఏర్పాటు చేయాలని మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవోదయ స్కూల్ కోసం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రేగా ప్రత్యేక చొరవతో ఏజెన్సీ ప్రాంతమైన జిల్లాకు నవోదయ పాఠశాల కావాలని నాటి ప్రభుత్వాన్ని ఒప్పించి అశ్వాపురం మండలంలోని బీజీ కొత్తూరు వద్ద 30 ఎకరాలు కేటాయించి నాటి కలెక్టర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం సీతారామ పంపుహౌస్ వద్ద ప్రభుత్వ భూమి 50 ఎకరాల్లో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు కోసం స్థలం కేటాయిస్తే ఆ కాలేజీని ప్రస్తుత ప్రభుత్వం బూర్గంపహాడ్ మండలం కృష్ణసాగర్‌కు తరలించేందుకు ప్రయత్నించడం మానుకోవాలని సూచించారు. అనువైన స్థలం ఉన్న బీజీ కొత్తూరులోనే పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా నాటి ప్రభుత్వ ప్రతిపాదనలకు అనుగుణంగా నవోదయ పాఠశాలనైనా బీజీ కొత్తూరులోనే పాలిటెక్నిక్ కళాశాల, నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వేరే ప్రాంతాలకు మార్చాలనే ఆలోచనను మానుకోవాలని, లేనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని మల్లారెడ్డి హెచ్చరించారు.

తప్పిపోయిన బాలుడి ఆచూకీ లభ్యం

బాలుడిని తల్లిదండ్రులకు అప్పచెబుతున్న పోలీసులు

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 8: తప్పినపోయిన బాలుడి ఆచూకి పోలీసులు వెతికి వారి తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన అదివారం పట్టణంలో చొటుచేసుకుంది. మండలంలోని రొంపెడు పంచాయతీ మిట్టపల్లి గ్రామానికి చెందిన సుధీర్ కుమార్‌కు ఐదు సంవత్సరాల కుమారుడు దీక్షిత్ ఉన్నాడు. అదివారం జేకే కాలనీలో శ్రీ హరిహర క్షేత్రంలో జరిగే మహాపడిపూజకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చారు. రద్దీ ఎక్కువగా ఉండడంతో దీక్షిత్‌న్న తప్పిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికిన బాబు కనిపించక పోవడంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కొన్ని గంటల్లోనే బాబు ఆచూకి కనుగొని వారి తల్లిదండ్రులకు అప్పజెప్పారు. సుధీర్ కుమార్ తన బాబును అప్పగించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

మాట్లాడుతున్న గుగులోత్ హరిలాల్ నాయక్

పాల్వంచ, డిసెంబర్ 8: సమగ్ర శిక్షా ఉద్యోగుల సర్వీసును ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ హరిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ డిమాండుతో మూడు రోజులుగా కలెక్టరేట్ వద్ద ధర్నా చౌక్‌లో రిలే దీక్ష చేస్తున్న ఉద్యోగులకు ఆయన ఆదివారం మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. సమగ్ర శిక్షా అభియాన్‌లో చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరిస్తామన్న హామీని సీఎం రేవంత్ రెడ్డి నిలుపుకోవాలని కోరారు. నాయకులు ప్రసాదరావు, సరియా, మోహన్ భూక్యా, చందు భట్టు, సిద్ధు, వనమా సురేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు దండి రాములు

అశ్వాపురం, డిసెంబర్ 8: మండలంలోని నెల్లిపాక సొసైటీ పరిధిలో చేపడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సీపీఎం బృందం ఆదివారం సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. ధాన్యం తూర్పారబట్టే మిషన్లు కనీసం ఆరు అవసరం ఉండగా ఒకటే మిషన్ ఉండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వాతావరణ వర్షసూచన ఉన్నందున ఒడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు రైతులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు దండి రాములు, బద్దం శంబిరెడ్డి, గొడుగు వెంకన్న, తునికేసి సుధాకర్, బొడ్డు రాములు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు పింఛన్లు ఇవ్వాలి

మాట్లాడతున్న హమాలీ రాష్ట్ర నాయకుడు సారంగపాణి

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 8: హమాలీ కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని హమలీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదివారం మండలంలోని ముకుందాపురం క్యాంపు సెంటర్లలో జరిగిన హమాలీ ముఠా కార్మికుల సమావేశంలో యన మాట్లాడారు. 50 సంవత్సరాలు దాటిన హమలీలు అనారోగ్యాలతో బాధపడుతున్నారని ప్రభుత్వం వారికి పింఛన్‌తో పాటు పక్కా గృహలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పూనెం లక్ష్మణ్, కోడెం ఆశోక్, మూతి కోటేశ్, శ్రీకాంత్, రాకేశ్ రవీందర్, చందు, సారయ్య పాల్గొన్నారు.

13న చలో అసెంబ్లీ

మాట్లాడుతున్న టీయూసీఐ నాయకుడు యాకుబ్ షావలి

ఇల్లెందు, డిసెంబర్ 8: ఈ నెల 13న సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీ యూసీఐ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకుబ్ షావలి పిలుపునిచ్చారు. ఆదివారం జేకే సివిల్స్ విభాగం కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు పరిశ్రమ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో నడుస్తున్నదని, కార్మికుల శ్రమ దోపిడి జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీయూసీఐ నాయకులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, విజయ, తరుణ్, ప్రణయ్, మల్లిక, సైదా, లలితకుమారి పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ నాయకుడు ప్రసాద్

ఇల్లెందు, డిసెంబర్ 8: పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న కార్మిక సంఘాల జేఏసీ తలపెట్టిన చలో హైదరాబాద్ ధర్నాను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు డీ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లెందు ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నాయకులు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్నా నేటికీ ఏఒక్క సమస్య పరిష్కరించలేదని విమర్శించారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జటంగి వెంకన్న, నాయకులు కొక్కు నాగేశ్వరరావు, నరాటి వెంకటేశ్వర్లు, సామేల్, మోహన్‌రావు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్య నిత్య కల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, డిసెంబర్ 8: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం అంతరాలయంలో మూలవరులకు 108 స్వర్ణపుష్పాలతో అర్చకులు అర్చన జరిపి ధ్రువమూర్తులకు ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యపూజలు భక్తిశ్రద్ధలతో జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను ప్రాకార మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

అన్నదానానికి రూ.2లక్షలు వితరణ

రూ.2లక్షల చెక్కును అందజేస్తున్న భక్తుడు

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో అన్నదాన నిమిత్తం ఏపీలోని కృష్ణా జిల్లా పెనమలూరు మండలం పోరంకికి చెందిన శ్రీహరి వంశీ అన్నదానం నిమిత్తం రూ.2,02,232ను ఆలయ ఉద్యోగులకు ఆదివారం అందజేశారు. అర్చకులు వంశీకి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

దళిత పూజారికి సత్కారం

రాములు స్వామిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే తెల్లం

శ్రీసీతారామచంద్రస్వామిని ఆదివారం దర్శించుకున్న వరంగల్ జిల్లా దువ్వాడ మండలం ముదునూరు గ్రామానికి చెందిన దళిత పూజారి గాదె పాక రాములును ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తన క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా పూజారి మాట్లాడుతూ పోకల దమ్మక్క, భక్తకన్నప్ప, శబరిమాతలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. గత 30 ఏళ్లుగా ఆధ్యాత్మిక విషయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి హిందూ ధార్మిక కార్యక్రమాలను నెలకొల్పాలని పోరాటం చేశానన్నారు.

సాయిబాబా రథోత్సవం

సాయిమాలధారులతో రథోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం శ్రీషిర్డీ సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయిమాలదారులతో ఆదివారం ఆలయంలో రథోత్సవం నిర్వహించారు. ఆలయం నుంచి ఊరేగింపుగా బాణసంచాతో గోదావరికి బా